గెలిచాక..రేవంత్‌రెడ్డి మాట మార్చిండు

విజయోత్సవ సభలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్,ఫిబ్రవరి 2 : నమ్మి ఓటు వేసిన రాష్ట్ర ప్రజలను సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల అమలులో మోసం చేస్తున్నారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నిర్వహించిన మేడ్చల్ నియోజకవర్గం విజయోత్సవ సభకు మల్లారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఎన్నికలు ముగిశాక ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్న సీఎం ప్రస్తుతం మాట మార్చాడని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో దేశంలో కాంగ్రెస్ గెలుస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు జరుగుతుందని తెలుపడం ప్రజలను మోసం చేసినట్లేనని అన్నారు.

దేశంలోనే నియోజకవర్గం ఆదర్శం

దేశంలోనే మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలోఆదర్శమని మల్లారెడ్డి అన్నారు. మూడు కార్పొరేషన్లు,7మున్సిపాలిటీలు,61 గ్రామ పంచాయతీలు ఉన్న మేడ్చల్ నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని మల్లారెడ్డి వివరించారు. ఘట్‌కేసర్‌లో 14 ఏండ్లు పెండింగ్‌లో ఉన్న వంతెన నిర్మాణ పనులను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తిరిగి ప్రారంభించామన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..

గతంలో ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం నియోజకవర్గంలో ఏపని కూడా చేయలేదన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు, ఫీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి,బోడుప్పల్ మేయ ర్ బుచ్చి రెడ్డి,ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్,పోచారం చైర్మన్ కొండల్ రెడ్డి,వైస్ చైర్మన్లు రెడ్డ్యానాయక్, మాధవ రెడ్డి, పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో జరిగిన విజయోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

విజయోత్సవ సభకు హాజరైన నాయకులు,కార్యకర్తలు

విజయోత్సవ సభ విజయవంతం

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ విజయోత్సవ సభకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. – పీర్జాదిగూడ

గంజాయి విక్రేతలు అరెస్టు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 2: గంజాయి అమ్ముతున్న వ్యక్తులను అరెస్టు చేసిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మౌలాలికి చెందిన దబ్బాకుల మహేష్, అడబాల నాగరాజు స్నేహితులు. వీరిద్దరు నాగపూర్ నుంచి కిలోన్నర గంజాయిని తీసుకొచ్చి మంగ మోహన్, సాయికుమార్‌లకు విక్రయిస్తున్నారు. వీరుద్దరు శుక్రవారం డివిజన్ పరిధిలో తిరుగుతుండగా పోలీసులకు అనుమానం వచ్చి వారిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించడంతో గంజాయి అమ్మడం, కొనడం చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు వారి నుంచి కిలో గంజాయి, బైక్‌ను స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గీత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న గీత కార్మికులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 2: గీత కార్మికుల సమస్యలనుపరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్రంలోని కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని దాదాపు ఐదు లక్షల మంది గీత కార్మికులు తమ వృత్తిపై ఆధారపడి జీవస్తున్నారని తెలిపారు. ఈవిషయంపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభు త్వం చర్యలు తీసుకునే మాదిరిగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబల శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్, సట్ల ప్రభాకర్ గౌడ్, దొంతి ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో సమస్యలను పరిష్కరిస్తాం..

రామంతాపూర్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్,ఫిబ్రవరి 2 : సర్కారు బడుల్లో సమస్యలను పరిష్కరిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చాఉ. శుక్రవారం రామంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్‌లోని ఊర్దూ మీడియం స్కూల్‌ను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. స్కూల్ గదులు,భోజన వసతులు పరిశీలించి, టీచర్లతోచర్చించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలల అభ్యున్నతికి తమవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, శ్రీకాంత్‌గౌడ్, పవన్, శంకర్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా 'బీఆర్ఎస్'

చర్లపల్లి: బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి తల్లి బీఆర్ఎస్ నాయకురాలు కమల అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దవాఖానకు వెళ్లి పరామర్శించారు.

కార్యక్రమంలో ఏఎస్‌రావునగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడుమహిపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కీసర, ఫిబ్రవరి 2: గ్రామాల్లో ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలున్నా వాటిని త్వరగా పరిష్కరించాలని ఎంపీపీ మల్లారపు ఇందిర సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. మండల సభకు రాని అధికారుల మీద జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ హెచ్చరించారు. వచ్చేది వేసవి కావడంతో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, తహసీల్దార్ అశోక్‌కుమార్, జడ్పీవైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, ఎంపీడీవో గ్యామనాయక్, ఎంపీవో, ఎంపీటీసీలు , అధికారులు పాల్గొన్నారు.

మండల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అశోక్‌కుమార్



వైస్ చైర్మన్‌ను శాలువాతో సత్కరిస్తున్న వైస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేశ్‌గుప్త

వైస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

కీసర, ఫిబ్రవరి 2: కీసర మండల ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు పన్నాల బుచ్చిరెడ్డిపై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. ఇటీవల మండల సహకార సం ఘం సభ్యులందరూ కలిసి వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టారు. శుక్రవారం పీఏసీఎస్ జిల్లా అధికారి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో అవిశ్వాసానికి సంబంధించి ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశానికి ఏడుగురు సభ్యులు రాకపోవడంతో బుచ్చిరెడ్డిపై పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని సహకార సంఘం అధికారి ప్రకటించారు.దీంతో బుచ్చిరెడ్డి ఉపాధ్యక్షుడిగా కొనసాగనున్నారు.

త్వరలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మిస్తాం..

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 2 : నాగారం మున్సిపాలిటీలో త్వరలో ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణం చేపడుతామని మున్సి పల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి తెలిపారు.కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి రూ.కోటి 40 లక్షల నిధుల మంజూరు పత్రాన్ని చంద్రారెడ్డికి అందజేశారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఉపకేంద్ర నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి పనులను ప్రారంభిస్తామన్నారు.

చైర్మన్ చంద్రారెడ్డికి నిధుల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రఘునాథ్ స్వామి

పల్లెల్లో 'ప్రత్యేక' ఏలుబడి షురూ...

బండమాదారంలో మినిట్స్ బుక్‌లో ప్రత్యేక అధికారిగా సంతకం చేస్తున్న ఏవో అర్చన

మేడ్చల్ రూరల్, ఫిబ్రవరి 2: గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన శుక్రవారం ప్రారంభమైంది. మేడ్చల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు నియమితులయ్యారు. అధికారులు గ్రామాలకు వెళ్లి జీపీ కార్యాలయ మినిట్స్ పుస్తకాల్లో సంతకాలు చేసి విధులను చేపట్టారు.

కీసర మండలంలో

కీసర: మండలంలో ఉన్న 10 పంచాయతీల్లో శుక్రవారం స్పెషల్ అధికారులు బాధ్యతలను తీసుకున్నారు. మండలంలోని గోధుమకుంటలో మేడ్చల్ జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ పి. రవీందర్ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. అదేవిధంగాఅంకిరెడ్డిపల్లి, భోగారం, యాద్గార్‌పల్లి, తిమ్మాయిపల్లి, చీర్యాల్, గోధుమకుంట, రాంపల్లిదాయర, నర్సంపల్లి తదితర గ్రామాల్లో స్పెషల్ అధికారులుగా బాధ్యతలు చేపట్టారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి:కార్పొరేటర్

చర్లపల్లి, ఫిబ్రవరి 2: డివిజన్ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని విద్యామారుతీనగర్, ఐజీ కాలనీల్లో కార్పొరేటర్ పర్యటించి స్థానిక కాలనీల హద్దు సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, వెంకట్‌రెడ్డి, తన్వీర్, నజీర్, సయ్యద్ అలీ పాల్గొన్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీలో విద్యుత్ ఈఈఎస్ఎల్ పీఈ కరుణాకర్, సూపర్‌వైజర్ రాకేశ్, తదితరులతో కలిసి కార్పొరేటర్ విద్యుత్ సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఐజీ కాలనీలో సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మేడ్చల్, ఫిబ్రవరి 2 : వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలని ఎంఈవో వసంతకుమారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అనంతపద్మనాభం, మంజుల, విజయారెడ్డి, రంగాచారి, శంకరయ్య, రామారావు, గోపాల్, దేవేందర్, రాజశేఖర్, కొండయ్య, అంజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఈవో వసంతకుమారి

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 2: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ అన్నారు. శుక్రవారం సర్దార్‌పటేల్ నగర్‌లోని డ్రైనేజీ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాములు, డివిజన్ అధ్యక్షుడు నర్సింగరావు, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, లక్ష్మణ్, రావు, ఆనంద్ పాల్గొన్నారు.

సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించం

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 2: నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని మల్కాజిగిరి డీసీపీ రాజు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం నేరేడ్‌మెట్ డివిజన్ మధురానగర్ ప్రధాన రహదారిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై పలువురు స్థానికులు మున్సిపాల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఆ మేరకు అధికారులు పరిశీలించి నేరేడ్‌మెట్ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈకార్యక్రమంలో పోలీసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఉప్పల్, ఫిబ్రవరి 2 : గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఉప్పల్ ఎస్సై రమేష్ కథనం ప్రకారం రామంతాపూర్ హెచ్‌పీఎస్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి పడిపోయి ఉన్నట్లు సమాచారం అందింది. ఈమేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. కేసు నమో దు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విజయోత్సవ సభకు తరలిన శ్రేణులు

బోడుప్పల్, ఫిబ్రవరి 2 : మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభకు బోడుప్పల్‌కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

ప్రతి డివిజన్‌లో వసతులు కల్పిస్తాం:మేయర్

పీర్జాదిగూడ, ఫిబ్రవరి2: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి అన్ని డివిజన్లలో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం నగరపాలక పరిధి 2వ డివిజన్ ధరణి కాలనీలో రూ. 10 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు, సుదర్శన్‌నగర్ కాలనీలో రూ.11లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ స్థానిక కార్పొరేటర్ సుభాష్‌తో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో కమిషనర్ ఇస్లావత్ నమ్య, అధికారులు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ సుభాష్‌నాయక్

విద్యార్థులు లక్ష్యంపై గురి పెట్టాలి

విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 2 : విద్యార్థులు కళాశాలలో చేరిన మొదటి ఏడాది నుంచే లక్ష్యంపై గురి పెట్టి చదవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నవోత్సవ్ పేరుతో ప్రెషర్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో యంగ్ మేనేజర్, బిజినెస్ ఇండియా, క్యాప్షన్ క్విజ్ తదితర పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.

కుష్ఠువ్యాధి నివారణపై అవగాహన

ఉప్పల్, ఫిబ్రవరి 2 : ఆరోగ్య సంరక్షణపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లెప్రాలజిస్ట్ కోశాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం రామంతాపూర్‌లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రపంచ కుష్ఠు వ్యాధి నివారణ పై డాక్టర్ రాజ్యలక్ష్మి హాజరై అవగాహన కల్పించారు.

జీపీ పాలకవర్గానికి సన్మానం

శామీర్‌పేట,ఫిబ్రవరి 2: గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవి కాలం ముగియడంతో మండలం పరిధి అలియాబాద్ గ్రామంలో శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించి పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమార్‌యాదవ్, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్లు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు..

ఉప్పల్ :భగవద్గీత గంగాధర శాస్త్రీ ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులను రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి సన్మానించారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

ఉప్పల్, ఫిబ్రవరి 2 : క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంపొందించాలని రైల్వే ఎస్పీ గోనె సందీప్ అన్నారు. హబ్సిగూడలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్ క్రీడా దినోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని పెంచేవిధంగా క్రీడాకారులు రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



విజయసూచికను చూపుతున్న విద్యార్థులు

పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ కోత

కాప్రా, ఫిబ్రవరి 2: 33/11కేవీ మౌలాలి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు.

శామీర్‌పేట పరిధిలో..

శామీర్‌పేట: 33కేవీ లాల్‌గడి మలక్‌పేట ఫీడర్, 132-33కేవీ లాల్‌గడి మలక్‌పేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అందుకు వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

మల్కాజిగిరి పరిధిలో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి సబ్ స్టేషన్ 33-11కేవీ విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యా హ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు.

'సుకన్య సమృద్ధి'కి గౌరవ వేతనం

శామీర్‌పేట: ఆడపిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సుక న్య సమృద్ధి పథకానికి ఓ ఎంపీటీసీ గౌరవ వేతనాన్ని కేటాయించాడు.శుక్రవారం కేశవరం ఎంపీటీసీ గోనె హనుమంత్‌రెడ్డి ఈ గ్రామానికి చెందిన 10 ఏండ్లలోపు బాలికలు ఉద్విక, హసినిలను ఎంపిక చేసుకొని వారికి తమకు వస్తున్న గౌరవ వేతనం రూ. 6500 చొప్పున పోస్టాఫీస్‌లో సుకన్య సమృద్ధి ఖాతాను తెరిచి నగదును జమచేసి ఉదారతను చాటుకున్నాడు.

ఎంపీటీసీ గౌరవ వేతనం అందజేస్తున్న గోనే హనుమంత్‌రెడ్డి.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE M.M.DISTRICT AT :: MALKAJGIRI
E.P.No. 75 Of 2023
IN
ABR/CF/No. 305 Of 2021
Between:
M/s Margadarsi Chit Fund Pvt Ltd.,
... Decree Holder.

And
Mr.A.Rama Krishna Reddy & Others
... Judgement Debtors.

To
Mr. A.Rama Krishna Reddy, S/o.A.Linga Reddy, R/o. Plot No.59. Sonia Gandhi Nagar, Kushaiguda, M.M.District.
...J.D.No.01

Please take notice that the above **EP** is filed against you for recovery of Rs.1,94,139/- (Rupees One Lakh Ninety Four Thousand One Hundred and Thirty Nine Only) and the same is posted to 16.02.2024 for your appearance in the court at 10.30 A.M. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//
Sd/- **K. YADAGIRI RAO**, ADVOCATE
FOR DECREE HOLDER
#104, Adithya Towers Vinayaka Nagar. Neredmet. Secunderabad.
Place : Malkajgiri, Dt:

హెచ్చరిక ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ **శ్రీ పుట్టా పవన్ కుమార్**, తండ్రి. లేట్ P.హనుమంతు, R/o. H.No.3-3-64/B5/3, ఎండోమెంట్ కాలనీ, రామంతాపూర్, హైదరాబాద్ వారు ఎండోమెంట్ కాలనీ, రామంతాపూర్, హైదరాబాద్ వద్దగల 79.5 చ.గజాల విస్తీర్ణం, సర్వే నం. 186/పార్ట్‌లో నం. 3-3-64/B5/3 కలిగిన ఇల్లు యొక్క యాజమాన్య సాధీనదారు మరియు అనుభవదారు మరియు దానిని సబ్-రిజిస్ట్రార్ ఉప్పల్ సమక్షంలో నమోదైన **రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 10393/2019**, తేది: 08.07.2019 ప్రకారం అతని విక్రయదారు నుండి కొనుగోలుచేసారు మరియు సదరు విక్రయదారులు సబ్-రిజిస్ట్రార్ ఉప్పల్ సమక్షంలో నమోదైన **రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 2427 ఆఫ్ 2002** ద్వారా కొనుగోలు చేసారు.

ఈ ఆస్తికి సంబంధితులు కాని P.రాజ్ కుమార్ అనే వ్యక్తి మోసపూరిత లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తూ మరియు టైటిల్ హోదా తగ్గిస్తూ పరువు నష్టం కలిగించే కథనాలు సృష్టిస్తున్నారని నా క్లయింట్‌కు తెలియవచ్చింది. అటువంటి చర్యలు ఉపేక్షించబడవు మరియు సదరు P.రాజ్‌కుమార్ పరువు నష్టం దావాతో పాటు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు అన్నింటినీ ఎదుర్కొవ్వాల్సి ఉంటుంది.

అస్తి షెడ్యూల్

హైదరాబాద్, రామంతాపూర్, ఎండోమెంట్ కాలనీ వద్దగల 79.5 చ.గజాల విస్తీర్ణం, సర్వే నం. 186/పార్ట్‌లో నం. 3-3-64/B5/3 కలిగిన ఇల్లు యావత్తూ. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం. 3 పార్ట్, **పడమర:** 33' వెడల్పు రోడ్, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్, **ఉత్తరం:** శ్రీమతి రూప మహేందర్ ప్లాట్ నం.4.

సం/- G. హరిలాల్, అడ్వకేట్
ఆఫీస్: 1-7-502/13, బాకారం, ముషీరాబాద్, హైదరాబాద్, పిన్-500020, సెల్: 99127 85193

బహిరంగ ప్రకటన

సంబంధితులు అందరికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ జొర్ల్లి సాయిప్రియ, భర్త. శ్రీ జొర్ల్లి హరీష్ హైదరాబాద్, హిమాయత్‌నగర్, హరికోర్‌బాగ్ వద్దగల 750 చ.గజాల మొత్తంలో 40 చ.గజాల విస్తీర్ణపు భూమిలో దామాషా అవిభాజ్య వాటాతో సహా 96.88 చ.అడుగుల విస్తీర్ణపు స్టిల్ట్ ఫ్లోర్‌లో పార్కింగ్ స్లాట్ నం. 402 మరియు కామన్ ఏరియాలతో సహా 996 చ.అడుగుల విస్తీర్ణం, K.V.R. భగవతి ప్లైడ్‌లో నాలుగవ అంతస్తులో మున్సిపల్ నం. 3-6-454 & 3-6-454/1/402 కలిగిన ఫ్లాట్ నం. 402 యావత్తూ యొక్క యజమాని మరియు దానిని జొర్ల్లి హరీష్ నుండి రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ తేది. 20 అక్టోబర్, 2023 క్రింద పొందారు. నా క్లయింట్ దీనిలో జాయింట్ సబ్-రిజిస్టార్-I, R.O. హైదరాబాద్ కార్యాలయంలో నమోదైన **రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది: 09 సెప్టెంబర్, 2021 రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 2820/2021** ప్రకారం పై సదరు ఫ్లాట్ యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ కలిగిన అమె బ్యాగ్‌ను పోగొట్టుకున్నారు మరియు పై ఫ్లాట్‌ను జొర్ల్లి హరీష్ కొనుగోలు చేసారు. పై సదరు బ్యాగ్ మరియు **ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది: 09 సెప్టెంబర్, 2021 రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 2820/2021** మరియు ఇతర ఒరిజినల్ డాక్యుమెంట్లు ఎవరైనా వ్యక్తి/వ్య